




రెడ్‌క్రాస్ వైద్యశాలకు రూ.2 లక్షలు విరాళం

ప్రజాశక్తి-నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ పొదలకూరు రోడ్డులోని కేన్సర్ హాస్పిటల్ నూతన భవనానికి రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు రెడ్ క్రాస్ స్పాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ ఎం.వి. సుబ్బారెడ్డి (నేతాజీ సుబ్బారెడ్డి) తల్లి తండ్రులు కీ.శే. ఎం. వి. వెంకట రెడ్డి, కీ.శే. ఎం. వి. లక్ష్మమ జ్ఞాపకార్థం రూ.2 లక్షలచెక్ ను ఛైర్మన్ పి. చంద్ర శేఖర్ రెడ్డి సమక్షంలో క్యాన్సర్ హాస్పిటల్ కన్వీనర్ ఎంవి .జుబైర్ కి అందించారు. రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు , బ్లడ్ సెంటర్ కొ-కన్వీనర్ వాకటి విజయకుమార్ రెడ్డి, రెడ్ క్రాస్ స్పాస్టిక్స్ సెంటర్ కో-కన్వీనర్ యన్. బలరామ నాయుడు, క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నాగేశ్వర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మి, సెక్రెటరీ పి. మస్తానయ్య పాల్గొన్నారు.



'మద్దతు' లేక సాగుకు దూరం..!

- 2.47 లక్షల ఎకరాలకు తీర్మానం
- లక్ష ఎకరాలే సాగు
- 4.41 లక్షల పుట్లు దిగుబడి తగ్గుదల
- రూ.661 కోట్లు నష్టం

ప్రభుత్వం రైతులకు రక రకాల పథకాల పేరుతో మభ్యపెడుతోంది. వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎంకిసాన్ పథకం, ఈ-పంట, వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా, పెట్టుబడి రాయితీ, పచ్చిరొట్ట, వరి, ఇతర విత్తనాల పంపిణీ పేరుతో అనేక పథకాలు అమలుచేస్తున్నారు. ఇదే సమయంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడానికి మాత్రం ముందుకు రావడం లేదు. ఫలితంగా జిల్లాలో రైతులు సాగుకు దూరమవుతున్నారు. రెండో పంట విషయంలో 2.47 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని ఐఎబి తీర్మానించింది. రైతులు కేవలం లక్ష ఎకరాలు మాత్రమే సాగుచేసినట్లు తెలుస్తోంది. సుమారు 1.47 లక్షల ఎకరాలు సాగుచేయలేదు. ఫలితంగా ఒక్క సీజన్‌లోనూ 4.41 లక్షల పుట్లు దిగుబడి తగ్గిపోయింది. దీంతో సుమారు రూ.661 కోట్లు ఒక్క సీజన్‌లోనే రైతులకు నష్టం వచ్చినట్లు సమాచారం..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది. తమది రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటూ అనేక రకాలు పథకాలు ప్రకటిస్తున్నాయి. ఇంతవరకు బాగున్నా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. దీంతో రైతులు వ్యవసాయం సాగుచేయడానికి సాహసం చేయడం లేదు. ప్రభుత్వం రైతు భరోసా, ఉచిత పంట బీమా, ఈ -క్రాప్, ఉచిత పంటల బీమా, పెట్టుబడి రాయితీ, విత్తనపంపిణీ, సమగ్ర వ్యవసాయ ప్రయోగశాలలు, వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్లకు సబ్సిడీ, పొలంబడి, రైతులకు ఎక్స్‌గ్రేషియా, వంటి పథకాలు అమలు చేస్తుంది. ఇలా గ్రామీణ ప్రాంతాల్లో ఏ మేరకు అమలు జరుగుతున్నాయో రైతులకు తెలుస్తోంది. ఇటీవల కాలంలో రైతులం దరికీ పథకాలు అమలు చేయడంకు బదులుగా రాజకీయాలు ఎక్కువ సాగుతున్నాయనే విమర్శలు న్నాయి. ప్రభుత్వాలు ఇన్ని పథకాలు అమలు చేస్తున్నా రైతులు రోజు రోజుకు సాగు విషయంలో వెనక్కి తగ్గుతున్నట్లు లెక్కలు చెబు తున్నాయి. జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్టులతోపాటు, కాలువలు, బోర్లు కింద ఏడాదికి సుమారు 13 లక్షల ఎకరాల్లో సాగుచేస్తున్నారు. ప్రతేడాది రెండు కార్లు పంట సాగుచేస్తున్నారు. సోమశిల, కండలేరులో రెండో పంట విషయంలో సాగునీటి ఇబ్బందులు వస్తున్నాయి. ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు (ఐఎబి) తీర్మానం చేసినా రైతులు సాగుచేయడానికి ముందుకు రాకపోవడం పట్ల రైతుల్లో తీవ్ర చర్చసాగుతోంది..


'మద్దతు' లేకపోవడంతో సాగుకు దూరం..!

సోమశిల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు, కండలేరు 68 టిఎంసిలు ఈ



సాగునీరు, మద్దతు ధర లేకపోవడంతో బీడుగా మారుతున్న భూములు

ప్రాజెక్టుల కింద తొలి పంటకు 5.45 లక్షల ఎకరాలు, రెండో పంటకు 2.47 లక్షల ఎకరాలకు ప్రతేడాది సాగునీరు అందిస్తుంది. ప్రాజెక్టుల్లోని నీటి నిల్వలను బట్టి నిర్ణయం చేస్తారు. ఈ ఏడాది మార్చిలో రెండో పంటకు నీరు విడుదల కోసం ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు (ఐఎబి) సమావేశం నిర్వహించారు. 2.47 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని తీర్మానం చేశారు. 32 టిఎంసిలతో 2.47 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. పెన్నా డెల్టా, కనుపూరు కాలువ, కావలి, దక్షణ, జికెఎన్ కాలువ కింద సాగుచేయాలని తీర్మానం చేశారు. తీరా చూస్తే కేవలం లక్ష ఎకరాల్లో మాత్రమే రైతులు సాగుచేశారు. దాదాపు 1.47 లక్షల ఎకరాలు సాగుచేయడానికి రైతులు ముందుకు రాలేదు. సాగుకు అవరమైన అన్ని పెరిగాయి. ఎకరానికి సుమారు రూ.25 వేల నుంచి రూ. 30 వేలు ఖర్చు అవుతుండగా, మద్దతు ధర దక్కకపోవడంతో కనీసం పెట్టుబడి రైతులకు అందడం లేదు. పుట్టి ధర ప్రభుత్వం రూ.15 నుంచి రూ.16,500 వరకు నిర్ణయిస్తున్నా దళారులు, మిల్లలర్లు కేవలం రూ.13 వేలకే కొనుగోలు చేస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోతున్నాయి. దీంతో కనీసం పెట్టుబడి కూడా చేతికి రాకపోవడంతో రైతులు వ్యవసాయం నుంచి వెనక్కి వెళుతున్నారు. జిల్లాలో రెండో పంట విషయంలో 1.47 లక్షల ఎకరాలు బీడుగా పెట్టారు. సాగు చేసుంటే ఎకరానికి మూడు పుట్లు చొప్పున 4.41 లక్షల పుట్లు దిగుబడి వచ్చేది. పుట్టికి సరా సరి రూ.15వేలు వచ్చినా సుమారు రూ.661 కోట్లు రైతులకు ఆదాయం వచ్చే పరిస్థితులుండేవి. రైతులకు మద్దతు ధర కల్పించని కారణంగా వ్యవసాయం నుంచి వెనక్కి వెళుతున్నారు. ఒక్క ఏడాది ఒక్క సీజన్‌లోనే ఇలాంటి పరిస్థితులుంటే, ప్రభుత్వం స్పందించకుంటే వ్యవసాయం సాగు ఇక కష్టమేనని రైతులంటున్నారు..



సోమశిల డ్యామ్



మాట్లాడుతున్న ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్ నారాయణరెడ్డిపేటలో పలు అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలకు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పొదుపు సంఘాల మహిళలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం 1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మెప్మా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైసిపి నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన మహిళలను ఉద్దేశించి ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదే తరహాలో మహిళ సాధికారతకు కషి చేస్తున్నారన్నారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ,జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మోయల్ల గౌరీ, జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ విభాగం అధ్యక్షులు మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య ఉన్నారు.

కార్మిక నేత నారు కృష్ణయ్యకు కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి-నెల్లూరు : సిఐటియు సీనియర్ నాయకులు నారు కృష్ణయ్య (76)కు సిపిఎం, సిపిఐ, పలు వామపక్ష పార్టీల నాయకులు కన్నీటి వీడ్కోలు పలికారు. గురువారం బాలాజీనగర్ ప్రాంతంలోని ఆయన స్వగృహం నుంచి బోడిగాని తోట ప్రాంతం వరకు అంతిమ యాత్ర సాగింది. నారు కృష్ణయ్య మృతి చెందిన సమాచారం తెలుసుకున్న కార్మిక సంఘాల నాయకులు పలువురు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నారు కృష్ణయ్య భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, కెవిపిఎస్ నాయకులు ఆలూరు తిరుపాలు, రైతు సంఘం నాయకులు చంద్రమౌళి, జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మేనేజర్ భోగేశ్వరరావు, ఎం.ఆర్.రెడ్డి, భ.ని.కా నాయకులు బత్తల క్రిష్ణయ్య, పి.సూర్యనారాయణ, మహిళా సంఘం నాయకులు షేక్ మస్తాన్‌బీ, రెహనాబేగం, డి.అన్నపూర్ణమ్మ తదితరులు సందర్శించి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోడిగాని తోట ప్రాంతంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం, సిపిఐ నాయకులు మాట్లాడుతూ నగరంలోని స్పినింగ్ మిల్‌లో కార్మికుడుగా పనిచేస్తూ కమ్యూనిస్టు, అభ్యుదయ భావాల పట్ల ఆకర్షితులై సిఐటియులో చేరారన్నారు. నాటి నుంచి జీవిత చివర దశ వరకు కమ్యూనిస్టుగా జీవించారన్నారు. నగరంలో లారీ వర్కర్స్ యూనియన్,సిఐటియు అనుబంధ సంఘాల ఏర్పాటులో కీలక భూమికను పోషించారన్నారు. సిపిఎం నాయకులు మాలకొండయ్య హత్యకు గురికావడంతో సిపిఎం నగర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారన్నారు. ఎంతో బాధ్యతా యుతంగా పనిచేసి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యులుగా, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎంతో కీలకమైన పదవులను స్వీకరించి జిల్లాలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లాలో సిపిఎం నిర్వహించిన అనేక ఉద్యమాలు, కార్మికోద్యమాలు విజయవంతం చేయడంలో కీలక భూమికను పోషించారన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి ఆశయ సాధనకు నేటి తరం నాయకులు అందరూ పనిచేయాలని పిలుపు నిచ్చారు.గోగుల శ్రీనివాసులు, బత్తల క్రిష్ణయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామరాజు, కూరపాటి జనార్ధన్, కిన్నెర కుమార్, నగేష్, దయాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



నారు కృష్ణయ్య భౌతిక కాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు, ఇన్‌సెట్లో నారు కృష్ణయ్య (ఫైల్)

బాల్య వివాహాలను అరికట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ హరి నారాయణన్, రెవెన్యూ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ, పోలీసు, విద్యా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేస్తూ కౌమార దశలో ఉన్న బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధానికి చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో పెద్ద ఎత్తున ప్రచార అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా కార్యక్రమాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవానీ, ఐసిడిఎస్ పిడి హేన సుజన పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

నేటి నుంచి న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

కోర్టులో దాఖలు చేసే ప్రతి పిటిషన్‌కు రూ. 20 వెల్ఫేర్ స్టాంపు అంటించాలని ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోర్టులను బహిష్కరించాలని కందుకూరు బార్ అసోసియేషన్ సమావేశం నిర్ణయించింది. గురువారం కందుకూరు న్యాయవాదుల సంఘం జనరల్ బాడీ సమావేశం సంఘ అధ్యక్షులు మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ కోర్టులో దాఖలు చేసే ప్రతి పిటిషన్‌కు రూ. 20 వెల్ఫేర్ స్టాంపు అంటించాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని 5వ తేదీ అమలు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేవారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కందుకూరులోని కోర్టులను బహిష్కరించి నిరసన తెలపాలని జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా నిర్వహించారు. న్యాయవాదులు చేయు ఆందోళనకు కక్షిదాలు ప్రజానీకం సహకరించి సంఘీభావం తెలియజేయాలని న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం మల్లికార్జునరావు, ఎస్ పవన్ కుమార్ కోరారు.

బాస్కెట్ బాల్ జిల్లా జట్టుకు 'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ గవర్నమెంట్ కాలేజ్ లో జరిగిన జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో కందుకూరు బిఆర్ ఆక్స్ ఫర్డ్ కాలేజ్ విద్యార్థులు జిల్లా స్థాయి కి సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన నలుగురు విద్యార్థులు.కె వేణు గోపాల్ ,టి.మనివర్మ పి అశోక్,టి మోహన్ చందులు ఉన్నారు. చిత్తూరు జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.



పొగాకు రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిటిఆర్ఐ సూచనల మేరకు పోగాకు సాగులో మెళకువలు పాటించాలని పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి చైన్ రామ్ మీనా రైతులకు సూచించారు. గురువారం ఆయన పొన్నలూరు పొగాకు రైతులకు పొగాకు నారుమళ్లు, పొగకు ఉత్పత్తిలో చేపట్టాల్సిన యజమాన్య పద్ధతులపై శిక్షణ ,పంట నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐటిసి ప్రతినిధి ప్రవీణ్ బాబు, పోలిశెట్టి కంపెనీ ప్రతినిధి రామంజనేయులు , జి పి ఐ ప్రతినిధి రవి కుమార్ పాల్గొని రైతులకు సూచ నలు చేశారు. వేలం నిర్వహణ అధికారి మాట్లాడుతు నాన్యమైన న్నారును తగిన సమయం లో నాటలన్నారు. ఐటిసి మేనేజర్ ప్రవీణ్ బాబు, కంపనీ మేనేజర్ రామాం జనేయులు మాట్లాడారు. ఫీల్డ్ ఆఫీసర్ జి ఉపేంద్ర ఉన్నారు.



16 నుంచి తనిఖీలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 16వ తేదీ నుంచి ఈవిఎం ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలు చేపడతామని జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ తెలిపారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటరు జాబితా పునశ్చరణ, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు మొదటి దశ తనిఖీలను ఈనెల 16వతేదీ నుంచి చేపట్టడం జరుగుతుందన్నారు. ఆ సమయానికి రాజకీయపార్టీల ప్రతినిధులు రావాలని సూచించారు. ఈ నెల 27న సమీకత ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచరుణ జరుగుతుందన్నారు. అక్టోబరు 27 నుంచి డిసెంబర్ 9వరకు స్వీకరించిన అభ్యంతరాలను డిశంబరు 26వ తేదీకల్లా పరిష్కరిస్తామన్నారు. టిడిపి ప్రతినిధులు ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, బిజెపి ప్రతినిధులు శ్రీనివాస్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు ధరణి కుమార్ ఉన్నారు.

వ్యవసాయ రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం : సిపిఎం



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-కందుకూరు

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను వ్యవసాయానికి దూరం చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం జిల్లా నాయకులు కత్తి శ్రీనివాసులు విమర్శించారు. జిల్లా సమగ్రాభివద్ధి కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 నుండి చేస్తున్న పాదయాత్రనేడు 4వ రోజుకు చేరింది. నాలుగో రోజు వలేటివారిపాలెం మండల లో నలదలపూరు,కాకుపాలెం, శింగమనేనిపల్లి, పోకూరు, పోలినేనిపాలెం, వలేటి వారిపాలెం పర్యటించింది. పాదయాత్ర అడుగడుగునా ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. నలదలపూరులో ఉపాధి కూలీలు మాకు కూలి తక్కువ ఇస్తూ వెట్టిచాకిరి చేపిస్తున్నారని పాదయాత్రగా తెలిపారు. రాయితీలను కుదించారని పేర్కొన్నారు.పోలినేనిపాలెంలో రైతులు స్మార్ట్ మీటర్లపై నాయకులకు ఫిర్యాదు చేశారు. పోకూరులో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించే విధంగా ఆందోళన చేయాలని విన్నవించారు. అంక భూపాలపురంలో చింతమాను చేను భూములను దళితులకు ఇచ్చే విధంగా పోరాటం చేయాలని కోరారు. వలేటివారి పాలెం లో దళితులకు శ్మశాన వాటిక సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. పాదయాత్ర లో బందం నాయకులు కత్తి శ్రీనివాసులు, జి శేషయ్య,జీవిబి కుమార్, జి వెంకటేశ్వర్లు, మాదాల. రమణయ్యలు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధులు కోత విధించి నిర్వీర్యం చేసే విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారని, వ్యవసాయ రంగాన్ని, రైతులను పట్టించుకోకపోతే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 99 శాతం సమస్యలు పరిష్కారమైనవన్న మాటలు అబద్ధాలని ప్రజలు ఆచరణలో గమనిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వహయాం లో ఒక్క భూ సమస్య కూడా పరిష్కారం కాలేదని విమర్శలు చేశారు. శ్రామికంగా కందుకూరు ప్రాంత అభివద్ధి కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రామాయపట్నం పోర్టు పరిధిలో 75శాతం స్థానికులకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ధరలు తగ్గిస్తామన్న పాలకులు ఆచరణలో పెంచి ప్రజలపై భారాలు వేటూ సిగ్గుచేటు అన్నారు. వీటికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో ప్రజలను చైతన్యం చేసి పోరాటాలకు కార్యోణ్ముకులను చేస్తామన్నారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా 13న నెల్లూరులో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ పాదయాత్రలో సిపిఎం నాయకులు దువ్వూరు జాన్, పర్రె భాస్కరరావు, సాదు చెన్నకేశవులు, గుండ్లతోటి మాధవమూర్తి, నలమోతు. శ్రీహరి,పి.వి. రామా రావు,పర్రె శివ, దార్ల. మాల్యాద్రి, మంగి.ఆశీర్వాదం, మంగి. కొండయ్య,సిఐటియు నాయకులు ఏ అరుణ, ఎం పద్మ, నారాయణమ్మ, సలోమి తోపాటు బందం నాయకులు పద్మ, శంషాద్,పి. నరసింహ, వేణు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న సిపిఎం నాయకులు

చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కందుకూరులోని టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 23వ రోజుకు చేరాయి. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చంద్రబాబుకు మద్దతుగా దీక్షల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసి 25 రోజులు దాటినా, స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో ఆయన పాత్ర పై సరైన ఆధారాలు చూపలేక, కోర్టులో కట్టు కథలు చెబుతున్నారన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు ఎన్ని పెట్టినా చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, కంద్రా మాల్యాద్రి, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బొద్దులూరి కొండలరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, ఈదర సుధాకర్, సుదర్శి శ్రీనివాసులు, ఎండేటి శ్రీనివాసులు, తల్లపనేని సుబ్బారావు, గోగినేని శివరామయ్య ఉన్నారు.

కందుకూరులో టిడిపి ప్రచారం

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరులో వరుసగా 4వ రోజు బాబుతో నేను కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పోస్టాఫీస్ సెంటర్ నుంచి అంకమ్మ తల్లి గుడి మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు, దుకాణదారులకు కరపత్రాలు పంచారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, నాయకులు చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, మహర్షి శ్రీను, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, పసుపులేటి శ్రీనివాసరావు, చుండూరి శీను, షేక్ రూబీ, షేక్ సలాం, ముచ్చు వేణు, పులి నాగరాజు, సయ్యద్ జియావుద్దీన్, షేక్ ఫిరోజ్, కరీముల్లా, పాలంకి ప్రసాద్, మంగపాటి శ్రీను, షేక్ గౌస్ బాషా, వడ్లమూడి చెంచునారాయణ ఉన్నారు.



కందుకూరులో..

నారాయణ మాటలు నమ్మొద్దు : అనిల్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు

మాజీ మంత్రి నారాయణను నమ్మి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు మోసపోవద్దని, ఎన్నికలు అయిన వెంటనే ఆయన మాయం అయిపోతారంటూ నగర ఎంఎల్ఎ పి.అనిల్‌కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. గురువారం నగర ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో వైసిపి సానుభూతి పరుల ఓట్లను నారాయణ తన కళాశాల సిబ్బందిచే తొలగిం పజేస్తున్నారని ఆరోపించారు. ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులు చేయించి కొంత మంది చనిపోయినట్లు, కొంత మంది చిరునామా మారినట్లు ధరఖాస్తులు చేయిస్తున్నారని మండిపడ్డారు. దీనిపై స్పష్టమైన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, దీనిపై నవాబుపేట పోలీసులకు ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. టిడిపి నేత నారాయణ దొంగ ఓట్లను నమోదు చేయిస్తూ తమపైనే బురదజల్లు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని ముత్యాలపాడు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో 410 మంది హాజరయ్యారు. నలుగురు డాక్టర్ల ద్వారా అన్ని పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. 20 మందికి పై ఆస్పత్రులకు సిఫార్సు చేశారు. లింగసముద్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్, డాక్టర్ అనురాధ, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ షాజుద్దీన్, డాక్టర్ శ్రావణి వైద్యపరీక్షలు నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని సచివాల యంలోని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్,ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షకులు,ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.సర్పంచ్ చెంచులక్ష్మి ఏర్పాట్లు చేశారు. తహాశీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ శేషుబాబు, ఎంపిటిసి కన్నే వెంకమ్మ, వైసిపి నాయకులు మల్లేబోయిన వెంకటేశ్వర్లు, కన్నే రాజారావు, సచివాలయం కన్వీనర్లు వట్టిగుంట వెంకటేశ్వర్లు, మల్లేబోయిన బుల్లియ్య, కనపర్తి మాలకొండయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ యల్లావుల మాధవ పాల్గొన్నారు.



లింగసముద్రం మండలంలో..

తోటపల్లిగూడూరు : ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని డిఎల్డిఓ వసుమతి పేర్కొన్నారు. బుధవారం తోటపల్లిగూడూరు మండలం వరిగొండ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఎంపీడీఓ కన్నం హేమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వసుమతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందివ్వాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. వాలంటీర్లు తమ పరిధిలోని గహాలను సందర్శించి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పిస్తారని వసుమతి తెలిపారు. ప్రజల ఆరోగ్య వివరాలను నమోదు చేసిన అనంతరం ఏఎన్ఎం, సీహెచ్‌సీ వైద్యాధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవసరమైన చికిత్సలు ఉచితంగా అందిస్తారన్నారు. తహాశీల్దార్ లావణ్య, ఈఓపిఆర్డి నారాయణరెడ్డి, వరిగొండ మెడికల్ ఆఫీసర్ నరసింహారావు, ఎంఇఒ జయరాం రెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించొద్దు : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎఫ్ఎ2 పరీక్షలు విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేవిగా కాకుండా ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించేవిగా ఉన్నాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి.శేషులు, ఎం.వి.చలపతి శర్మ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి దృష్టికి సైతం తీసుకెళ్లామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యత నిచ్చి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు చెప్పుకుంటున్నదని అయితే విద్యార్థులకు నిర్వహించాల్సిన పరీక్ష ప్రశ్నా పత్రాలను ప్రింటింగ్ చేయడానికి కావాల్సిన నిధులను విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సెల్ ఫోన్లో ప్రశ్నాపత్రాలను చూసుకొని విద్యార్థులకు బోర్డుపై వ్రాసి పరీక్షలు నిర్వహించాలని తెలపడం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇలా ప్రశ్నాపత్రాలు వాట్సఅప్ గ్రూపుల్లో రావడం వల్ల ఆ పరీక్షలకు తగిన ప్రాధాన్యత లేకుండా పోతుందనాన్రు.

టిడిపి నాయకులపై కేసు నమోదు

నెల్లూరు : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నగరంలో బుధవారం టిడిపి జిల్లా నేతలు నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొన్న టిడిపి, జనసేన, సిపిఐలకు చెందిన 16 మంది నాయకులపై చిన్నబజారు పోలీస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా నిర్వహించారని కేసులు నమోదు చేశారు. కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ మంత్రి సోమిరెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి , మాజీ ఎంఎల్ఎలు పాశం సునీల్ కుమార్, రామకష్ణ, కంభం విజయరామిరెడ్డి, ఎన్. సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మాలెపాటి సుబ్బనాయుడు, చేజర్ల వెంకటేశ్వర్లరెడ్డి, కోవూరు టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, గుమ్మడి రాజయాదవ్, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జనసేన నాయకుడు చెన్నారెడ్డి మాక్రాంత్రెడ్డి, సిపిఐ నాయకులు దామ అంకయ్యలపై కేసు నమోదు చేశారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

సోమశిల హైలెవల్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు: జిల్లా సమగ్ర అభివృద్ధికి సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర మూడవరోజు మండలంలోని ఏపీల గుంట నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాలెవెంగయ్య పాల్గొని మాట్లాడారు. 2012లో సోమశిల హై లెవెల్ పనులు చేపట్టగా 2013లో టెండర్లు, 2014లో అగ్రిమెంట్లు కుదిర్చారు. పనులు నత్తనడక సాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన నిధులతోనే 2014 నుంచి 2019 వరకు పనులు జరిగాయని పేర్కొన్నారు. మొదట చేయాల్సిన పనులలో కేతామన్నేరు వాగు మీద రిజర్వాయరు కట్టాల్సి ఉందన్నారు. ఇప్పటికీ అక్కడ భూసేకరణ పనులు చేపట్టలేదన్నారు. కేవలం రిజర్వాయర్ కు తట్టెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు. కాంట్రాక్టరు కోసం కంపసముద్రం దగ్గర ఫేజ్ 2 పనులు మొదలు పెట్టారని, మొదట ప్రారంభించిన పనులు పూర్తి చేయకుండా ఫేజ్ 2పనులు మొదలుపెట్టారని వాటికి మేము వ్యతిరేకం కాదని తెలిపారు. రాజకీయంగా 40 ఏళ్ల నుండి ఒకే కుటుంబం ఉన్న ఎన్నికల సమయంలో మరోసారి గెలిపించండి అభివృద్ధి చేస్తామని అంటారు. ఎన్నికల అనంతరం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదన్నారు. రాబోవు ఎన్నికల్లో ఏ రాజకీయ నాయకులు వచ్చిన గెలిచిన తర్వాత మా పనులు చేయాలని వాగ్దానం చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు వెంటనే పూర్తి చేయాలని మా మొదటి డిమాండ్ అని, అలాగే మద్దతు ధర చట్టాన్ని తీసుకువస్తామన్నారు. దాన్ని ఇంతగాలి తొక్కారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి విద్యుత్ మీటర్లు పెట్టేందుకు సిద్ధంగా ఉందని దానిని వ్యతిరేకించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలను పంపిణీ చేసి పండిన పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాలలో ఇలాంటివి ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. మండలంలో పనులు లేక ప్రజలు వలసలు వెళుతున్నారని 200 రోజులు ఉపాధి హామీ పనులను కల్పించాలని రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలన్నారు. గ్రామాలలో లింక్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వాటిని మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్, సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు లక్ష్మీపతి, వ్యకాస. జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, మండల కార్యదర్శి రూపాంజలి, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల, దుత్తలూరు మండల కార్యదర్శి మల్లికార్జున, మండల వ్యవసాయ సంఘం నాయకులు సుధాకర్, రామయ్య, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పలు రకాల రాకెట్ నమూనాలు ఏర్పాటు



ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్పి హైస్కూల్లో 15 మంది శాస్త్రవేత్తల బృందం భారత అంతరిక్ష వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సు ఎగ్జిబిషన్, పలు రకాల రాకెట్ నమూనాలను ఏర్పాటు చేసి అంతరిక్ష ప్రయోగాల ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బస్సు ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసినటువంటి చంద్రయాన్ -3 నమూనాలు, పలు అంతరిక్ష ప్రయోగాల నమూనాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. శాస్త్రవేత్తలు వీడియో ప్రదర్శన ద్వారా అంతరిక్ష ప్రయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల పాఠశాల విద్యార్థులు భారీగా వచ్చి ఈ నమూనాలను, బస్సు ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీహరికోట శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి మానవుడు అంతరిక్ష ప్రయోగాల ఫలితాలను తెలుసుకోవడమే భారత అంతరిక్ష వారోత్సవాల ముఖ్యోద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారులు శ్రీనివాసులు, హెడ్మాస్టర్ బుజ్జయ్య, జిల్లా సైన్స్ కేంద్రం క్యూరేటర్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి..


నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను ఉమ్మడి తెలుగు రాష్ట్రమే కాక ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తూ మద్దతు తెలుపుతున్నాయని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్పి ఛైర్మన్ చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక నరసింహా కాంప్లెక్స్ ఎదుట చేపట్టిన నిరసన దీక్షలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టయి నాటికి 25 రోజులు గడిచాయన్నారు. బుధవారం నెల్లూరులో చేపట్టిన గాంధీజీ వినతి పత్రం అందజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య రాజ్యాంగం బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేదని పైకి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రాజ్యాంగం నడుస్తుందని విముక్తి కలిగించాలని గాంధీజీకి వినతి పత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతలచెరువు బయన్న, మాజీ జెడ్పీటీసీ కలివేల జ్యోతి, మైనార్టీ నాయకులు రియాజ్, రైతు సంఘం నాయకులు బొజ్జ నరసింహులు, రాజా వెంకటస్వామి మధు అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

స్వయం కృషితో అభివృద్ధి చెందాలి


ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: యువత స్వయంకృషితో కష్టపడి ఇష్టమైన వృత్తిలో రాణిస్తే అభివృద్ధిలోకి వస్తారని, అలాంటి వారికి ప్రభుత్వ ప్రోత్సాహం ప్రజల సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరులోని ఎంఆర్ మున్సిపల్ ఆఫీస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ లస్సీ సెంటర్ ను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం ప్రారంభించి నిర్వాహకుడు అబ్దుల్ రజాక్ ను అభినందించారు. పట్టణంలో యువత ఇలా స్వయం ఉపాధి ద్వారా మరింత అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ లస్సీ సెంటర్ లో నాణ్యమైన వస్తువులను అందుబాటులో ధరలో ప్రజలకు అందించేలా ఉండాలని నిర్వాహకుడికి సూచించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి: తమకు మంచి జీవితాన్ని, సంస్కారాన్ని అందించిన తల్లిదండ్రుల స్మారకంగా పలు సేవాకార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం నాయకులు డాక్టర్ యేగూరు చంద్రశేఖర్ తెలిపారు. వారి తల్లి యేగూరు రమణమ్మ 10వ వర్ధంతి సందర్భంగా గురువారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యేగూరు సోదరులు చంద్రశేఖర్, జగన్ లు మాట్లాడుతూ, తమ తల్లిదండ్రులు యేగూరు చిన మాలకొండయ్య, రమణమ్మ ల స్మరణార్థం రక్తదానం చేశామన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, దామిశెట్టి సుధీర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకే 'ఆరోగ్య సురక్ష'


కొడవలూరులో


చేజర్ల మండలం పాడేరులో


మర్రిపాడు


ఆత్మకూరు మండలంలోని బట్టేపాడులో


ఉదయగిరిలో


వరికుంటపాడులో

ప్రజాశక్తి-కొడవలూరు
ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేందుకే ప్రభుత్వం ఆరోగ్య మరక్ష కార్యక్రమం అమలు చేస్తోందని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు స్పష్టం చేశారు. మండలంలోని కమ్మపాలెంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఆరోగ్య సమస్యలతో పేద ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు ఈ కుటుంబాల వారు , ఈ విషయాన్ని గ్రహించిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంద్వారా ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని అందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులను పెద్దసంకల్పించారని తెలిపారు. ఎత్తున అభివద్ధి చేయడంతోపాటు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారని చెప్పారు. అనంతరం అవ్వ తాతలకు ప్రభుత్వం ద్వారా వచ్చి కంటి అద్దాలను చలపతిరావు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో కీళ్ల, ఎముకుల వైద్య నిపుణులు నిఖిల్, కంటి వైద్య నిపుణులు ప్రశాంత్, కొడవలూరు పీహెచ్సీ వైద్యులు ఎం.రామకష్ణ, జి.బాల చంద్రబాదు, యల్లాయపాలెం వైద్యాధికారిని కావ్యాలు శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అవసర మైన వారిని గుర్తించారు. కార్యక్రమంలో ఎంపీపీ జి జ్యోతి, ఎంపీడీఓ పి సుబ్రహ్మణ్యం, సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ పి. అరుణకు మారి, వైసిపి నాయకులు బెల్లం వెంకయ్య నాయుడు, వెంకట నగేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు: ప్రజల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని మండల వైసిపి, జెడ్పీటీసీ సభ్యులు రావెళ్ళ నాగేంద్ర పేర్కో న్నారు. గురువారం మండలంలోని రామాపురం లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించిన ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని ఈ క్రయక్రమాన్ని మొదలు పెట్టినట్టు విశేషం అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆంద్రా బాల గురవారెడ్డి , సింగిల్ విండో చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, తదితరులు ప్రసంగించారు. ఆనంతరం ఈ వైద్య శిబిరానికి సంబంధించి రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ఆయేషా, కరిష్మా, కావ్య, వెంకటేష్, కోటేశ్వరరావులు అన్ని రకాల రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానికులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: దుత్తలూరు మండలం, వెంకటంపేట గ్రామ సచివాలయ పరిధిలో వైసిపి మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుండి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ, ఇప్పటికే ప్రాథమిక పరీక్షలతో ఆరోగ్య సమస్యలను గుర్తిస్తున్న జగనన్న ప్రభుత్వమన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నందిపాడు సొసైటీ చైర్మన్ మండ్ల శివ, సొసైటీ డైరెక్టర్ ఉండేలా దశరథరమిరెడ్డి,మండల జేఏసీ కన్వీనర్ అన్నం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎల్వీ మాలకొండారెడ్డి, ఎంపీడీఓ ఎం.సాయి ప్రసాద్, సర్పంచ్ పేరుమళ్ల సుజాత, హెల్త్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బట్టేపాడులో
ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పేద, ధనిక తారతమ్యం లేకుండా పేదలం దరికీ మెరుగైన వైద్యం అందించేందుకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బట్టేపాడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాటాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు ఒక వరమని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య ఉన్న వైద్యం అన్య లక్ష్యంగా ప్రజల చెంతకే ఏఎన్ఎం నుంచి స్పెషలిస్ట్ డాక్టర్ వరకు మన ఇంటి వద్దకే తెచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మనం రుణపడి ఉండాలన్నారు. అనం తరం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చడంతోపాటు అవసరమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో జెడ్పిటిసి ప్రసన్న లక్ష్మి, సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వాసిపల్లి లక్ష్మిరెడ్డి, సర్పంచ్ చెరుకూరి చిన్న చెంచయ్య, జెసిఎస్ మండల కన్వీనర్ వల్లపనేని రాజేంద్ర, డాక్టర్లు అనూష, దేవానంద్ ఎఒ కే. శ్రీనివాసులు, చిల్లూరు వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది, వాలంటీరు, గృహసారథులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం
సంపూర్ణ ఆరోగ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను ఉంచడానికి సిఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకొని అడుగులు వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మారం రెడ్డి పల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోగులకు చేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందాన్ని అందించాలని గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతి ఇంట్లోని కుటుంబ సభ్యులకు అవసరమైన ఏడు రకాల పరీక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, ప్రధానమంత్రి 15 సూత్రాల కమిటీ మెంబర్ కలివేల ఎలీషా కుమార్, తహశీల్దార్ ఎం.వి. సుధాకర్ బాబు, ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు, వైస్ ఎంపీపీ బసిరెడ్డి కష్ణారెడ్డి, సర్పంచ్ గాజులపల్లి భారతి చంద్ర రెడ్డి, వైద్యాధికారిని ఎ.స్వప్న, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

పాడేరులో
ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరమని చేజర్ల మండల అధ్యక్షుడు తుమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చేజర్ల మండలంలోని పాడేరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ తుమాటి విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబాన్ని మ్యాపింగ్ చేసి ఏ ఇంట్లో ఎలాంటి ఆరోగ్య బాధితులు ఉన్నారో గుర్తించడం వారికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం స్టాల్స్ పరిశీలించారు. ఆరోగ్య సురక్ష కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ పి. బాల గంగాధర్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, యు. పెంచలయ్య, గ్రామ సర్పంచ్ జి. వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కరీముల్లా, ఎంపీటీసీ సభ్యులు జి.ప్రభావతి , వైద్యులు మెహతాబ్, నవీన్, రాకేష్ దీప్తిలు, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ

మృతుని కుటుంబానికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి ఉత్తరక్రియలకు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజ రయ్యారు. 12వ వార్డులోని కౌన్సిలర్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి కొండా యుగలక్ష్మి చిత్రప టానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిశేషయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సత్కారాలు

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో" అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, వారికీ గురువారం ఘనంగా సత్కారాలు చేశారు. విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్‌గా పని చేస్తున్న జి.కళ్యాణి టీచర్, బోగోలు మం డలం, పాత బిట్రగుంట పాఠశాలలో ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న వేమూరు కళ్యాణ్‌లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూల మాలలేసి సన్మానించారు. ఈ సందర్భంగా జెవివి గౌరవాధ్యక్షులు బెజవాడ రవికుమార్, విశ్రాంత ఎం ఇఒ కల్లయ్య, జెవివి కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డిహరినాథ్, జిల్లాఉపాధ్యక్షులు పి.జానకిరామ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద, జెవివి బాధ్యులు స్వర్ణలత, కె. జాన్, మురళీకష్ణ, హరిశ్చంద్రారెడ్డి, ఎం. మాలకొండారెడ్డి, జె వి వి సభ్యులు పాల్గొన్నారు.

అందని పింఛన్..

ప్రజాశక్తి-కావలి
గతంలో నెల మొదటి తేదీనే ప్రభుత్వ పింఛన్ దారులకు నెలవారీ పెన్షన్ బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేది.ఏడాదికి పైగా నెల మొదటి వారంలో కొందరికి, రెండోవారంలో మరికొందరికి జమకావడం ఆందోళన కలిగిస్తూ ప్రభుత్వ పెన్షన్ దారులు తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారు.పెన్షన్ పై ఆధారపడి కుటుంబాలను పోషించే పెన్షనర్ల పరిస్థితులు దయనీయంగా ఉంటున్నాయి. కొందరు సంతానం తల్లితండ్రులు నెలవారీ పెన్షన్ ఇస్తేనే తల్లితండ్రులను ఇంట్లో ఉంచుకోడానికి, పోషించడానికి నిర్మొహమాటంగా ముఖాన్నే అడిగేసే దారుణ పరిస్థితులున్నాయి. నేటి సమాజంలో బటన్ నొక్కి, పలురకాల ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులకు డబ్బు వేస్తూ,రాజకీయ ప్రయోజనాలకు ప్రజాధనాన్ని ఉపయోగి స్తున్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ

అంతరిక్ష వారోత్సవాలు

ప్రజాశక్తి-సంగం
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భారత అంతరిక్ష వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.తొలుత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించి పలు ప్రయోగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఇస్రో శాస్త్రవేత్తలు ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. రాకెట్ సైన్స్ వైపు విద్యార్థులు మొగ్గుచూపేలా మీరందరూ విద్యార్థులను ప్రోత్సహిం చాలని కోరారు. ఇలాంటి ప్రాంతాల్లో అవసరమైన శాస్త్రసాంకేతికా భివద్ధికి సంబంధించి శిక్షణ సంస్థలు ఏర్పాటుకు తమ పూర్తి సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విద్య వ్యవస్థలో చేసిన సంస్కరణల కారణంగా ఆధునిక విద్య ప్రస్తుతం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆంగ్ల విద్య, డిజిటల్ క్లాస్ రూంలు, నైపుణ్యాభివద్ధి కోసం ప్రత్యేక కోర్సులు, ఉన్నత విద్య చదివే వారికి ప్రోత్సహకాలు అందిస్తారన్నారు.


అన్నం సుబ్బారావు వర్ధంతి

ప్రజాశక్తి-కావలి: విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నేత కామ్రేడ్ అన్నంసుబ్బారావు 11వ వర్ధంతి సందర్భంగా రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో రక్తదానం చేశారు. వారి కుమారుడు, అన్నం కిరణ్, మనవళ్లు లిఖిత్ తదితరులు రక్తదానం చేశారు.

సన్మాన గ్రహీతకు అభినందనలు..

ప్రజాశక్తి-ఉదయగిరి
సన్మాన గ్రహీత సయ్యద్ హుస్సేన్‌కి అభినందనలు తెలిపిన మిత్ర బందం. బుధ వారం అప్పసముద్రం ఉపాధ్యాయులు నాయబ్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబర్ 5నఇందుకూరు ప్రభాకర్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్‌జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు – 2023 సయ్యద్ హుస్సేనీ ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. తమ మిత్ర బందం తరపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.


సన్మానిస్తున్న దృశ్యం



భోజనం ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి
కావలి పట్టణం నివాసులు అన్నవరం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు అన్నవరం హనుమ కుమార్, వారి చిన్ననాటి స్నేహితుడు వత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న సూరే బాలకష్ణ – మంజుల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సంద ర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు సురేంద్ర మాట్లాడారు.

తహశీల్దార్‌కు సత్కారాలు

ప్రజాశక్తి-ఉదయగిరి
తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సానా శ్రీనివాసరెడ్డిని వైసీపీ నాయకులు సత్కారాలు చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయనను సర్పంచ్ సంఘ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆక్కుల రెడ్డి వక్స్ బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని వైసీపీ శ్రేణులతో ఆయనను శాలవాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. మెట్ట ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై సత్వరమే సమస్యలు పరిష్కరించాలని మరల తహశీల్దార్ గా ఉదయగిరి కి రావడం మండల ప్రజల కు అదృష్టమన్నారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, వెంగళరెడ్డి, మట్ల రామయ్య, లక్ష్మయ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



కష్టజీవుల పక్షపాతి నారు కృష్ణయ్య

ప్రజాశక్తి-నెల్లూరు
కష్టజీవుల పక్షపాతి నారు కృష్ణయ్య అని సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి సిమ్స్ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్న నారు కృష్ణయ్య బుధవారం తుది శ్వాస విడిచారన్నారు. నగరంలోని స్పిన్నింగ్ మిల్ కార్మికుడిగా తన జీవితాన్ని ప్రారంభించిన ఆయన కార్మిక సమస్యల కోసం యాజమాన్యంతో పోరా టాలు చేసి స్పిన్నింగ్ మిల్‌లో కార్మిక యూనియన్ నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు.